# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ వారి గ్రేడ్ పొందిన సంస్థ)

## విద్యాత్మక సమాచార సంపుటి :: 2026–27

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY

*(Accredited by National Assessment and Accreditation Council with Grade)*

## PROSPECTUS: 2026–27

నేషనల్ హైవే–16, బొమ్మూరు, రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ –533 124.

www.teluguuniversityap.in

## ముఖ్యమైన తేదీలు

పి.జి., డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల ప్రవేశ దరఖాస్తు ధర రూ. 500/-

ప్రవేశ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 17 .10.2026

ఆలస్య రుసుము రూ.300/-లతో ప్రవేశ దరఖాస్తు స్వీకరణకు

చివరి తేది: 22.10.2026

దరఖాస్తు రుసుమును Online ద్వారా Q.R Code Secan ద్వారా చెల్లించాలి

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## రాజమహేంద్రవరం

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

బొమ్మూరు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ఆచార్య డి. మునిరత్నం నాయుడు

**ఉపాధ్యక్షులు ఐ/సి**


## ఉపాధ్యక్షుల వచనం

తేది: 01.09.2026

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, దివంగత మాన్య ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు గారి మానస పుత్రిక పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం. తెలుగుభాష సాహిత్యాలను ప్రపంచవ్యాప్తం చేయడానికి డా. నందమూరి తారక రామారావుగారు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని తేది:2.12.1985న ప్రారంభించారు. హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా రాజమండ్రి, శ్రీశైలం, వరంగల్, కూచిపూడి ప్రాంతీయ కేంద్రాలుగా ఈ విశ్వవిద్యాలయం పరివ్యాప్తి చెందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తరువాత 2025 మే నెలలో జి.ఓ. నెం.23, తేది: 23.5.2025 ద్వారా రాజమహేంద్రవరం ప్రధాన కేంద్రంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.

2000 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన జాతి మన తెలుగుజాతి. 1000 సంవత్సరాలకు పైగా అపార తెలుగు సాహితీ సంపద కలిగిన జాతి మన తెలుగుజాతి. ప్రపంచ సంస్కృతులలోనే ఒక ప్రత్యేకతను సంతరించుకున్న సంస్కృతి మన తెలుగు సంస్కృతి. తెలుగుజాతి ప్రస్తావన ఐతరేయ బ్రాహ్మణ కాలం నుండి వినిపిస్తుంది. తెలుగు భాష, సంస్కృతులకు అమరావతి బౌద్ధ స్థూపంలోని 'నాగోబు' సాక్ష్యాధారంగా పరిశోధకులు ఉటంకిస్తారు. ఆంధ్రులు అత్యంత పరాక్రమవంతులుగా మహాసామ్రాజ్య నిర్మాతలుగా క్రీస్తుపూర్వం నుంచి పెక్కు దేశాలతో వర్తక వాణిజ్యాలు నెరపి సత్సంబంధాలు కలిగినవారుగా చరిత్రలో ప్రసిద్ధి పొందారు. అటువంటి తెలుగువారు ప్రాచీన కాలం నుండి నేటివరకు భారతదేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ నివసిస్తున్నారు.

మన పూర్వీకులు రాజ్యవిస్తరణ కోసం, వ్యాపార వాణిజ్యాల కోసం విదేశాలకు వెళ్ళారు. క్రీస్తు పూర్వమే తెలుగు ప్రజలు రోమ్, గ్రీస్, సింహళం, చైనా, టిబెట్, మలయా, సుమిత్ర, జావా, ఇండోనేసియా, థాయిలాండ్ వంటి దేశాలతో వర్తక వాణిజ్యాలు జరిపినట్లు చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తోంది. కొన్ని దేశాల్లో రాజ్యాధికారం కూడా చేపట్టారు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండు, బర్మా, మలేసియా, మారిషస్, ఫిజీ, శ్రీలంక వంటి దేశాలకు రెండు శతాబ్దాలకు పూర్వం తెలుగువారు వలస వెళ్ళినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. 19వ శతాబ్దం నుండి పై చదువులకోసం ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, న్యూజిలాండ్ మొదలైన దేశాలకు వలస వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. దుబాయ్, మస్కట్, కువైట్, నైజీరియా వంటి అరబ్ దేశాలకు ఇటీవలి కాలంలో జీవనోపాధి కోసం వలసలు వెళ్ళారు, వెళ్తున్నారు కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే వివిధ దేశాలలో తెలుగు వారు తమ ఉద్యోగాలలో రాణిస్తూ స్థానికంగా ప్రభుత్వ పదవులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

ఈ విధంగా కొన్ని రాజకీయ, చారిత్రక కారణాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళి స్థిరపడ్డారు. భాషాప్రయుక్త రాష్ట్రాల వల్ల కొంతమంది ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగువారు నివాసాంధ్రులయ్యారు. తెలుగువారు ఆయా ప్రాంతాల్లో ఉంటూ తమ మాతృభాషను కాపాడుకుంటూ అక్కడి భాషాసంస్కృతులతో మమేకమై జాతీయసమైక్యతకు దోహదం చేస్తున్నారు.

ఇంత సుదీర్ఘ నేపథ్యం కలిగిన తెలుగువారి భాష, సాహిత్య, సంస్కృతుల పరిరక్షణ, పరివ్యాప్తి ధ్యేయంగా నందమూరి తారక రామారావుగారు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అటువంటి విశ్వవిద్యాలయానికి రాష్ట్ర విభజన తరువాత నన్ను స్థాపక ఉపాధ్యక్షులు ఐ/సిగా నియమించిన మాన్య ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రివర్యులు, గౌరవనీయులు మాన్య శ్రీ పవన్ కల్యాణ్ గారికి, విద్యాశాఖామాత్యులు గౌరవనీయులు మాన్య శ్రీ నారా లోకేష్ గార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

విద్యాసంవత్సరం కాపాడుకునే ఉద్దేశంతో కాలాతీతమైనందువల్ల ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరం, శ్రీశైలం, కూచిపూడి ప్రాంగణాలలో ఇప్పటివరకు నిర్వహిస్తున్న కోర్సులను దృష్టిలో పెట్టుకుని 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభించడం జరిగింది. తొలిసారిగా ఈ కోర్సులకు సంబంధించిన పరీక్షలను విజయవంతంగా నిర్వహించి ఫలితాలను విడుదల చేయడమైంది. దీనికి సంబంధించిన 'సమాచార సంపుటి' విడుదల చేయడం జరిగింది. ఆసక్తి కలిగిన విద్యార్థులందరూ ఆయా కోర్సుల్లో చేరి తెలుగు విశ్వవిద్యాలయం పరిపుష్టికి తమ చేయూతనిచ్చారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న కోర్సుల్లో బహుళ ప్రజాదరణ పొందిన వాటిని విశ్వవిద్యాలయానికి అందుబాటులో ఉన్న మానవ వనరులు, నిధులను దృష్టిలో పెట్టుకుని మరికొన్ని కొత్త కోర్సులను ఈ సంవత్సరం (2026-27) ప్రవేశ పెట్టాలని అనుకున్నాం. కొన్ని అనివార్య కారణాలవల్ల కొత్త కోర్సులు ప్రారంభించడానికి ఇంకొంత సమయం పడుతుంది. 2026-2027 విద్యాసంవత్సరం ఆలస్యమవుతున్నాందు వల్ల ప్రవేశ ప్రకటన కొంచెం ఆలస్యమైంది. అకడమిక్ సెనేట్ సభ్యులు నియామకం జరగకపోవడంతో విశ్వవిద్యాలయ పనులు నిర్దేశించిన గడువులో చేయడానికి ఆటంకం ఏర్పడింది. పై కారణాలవల్ల 2025-26 విద్యాసంవత్సరంలో నిర్వహించిన కోర్సులతో పాటు అదనంగా 2026-27 విద్యాసంవత్సరంలో జ్యోతిష్యం, యోగా అంశాలలో సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు మాత్రమే కొత్తవి ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభిస్తున్నాం. ఈ కోర్సుల వివరాలు కూడా ఇందులో సమగ్రంగా పేర్కొనడమైంది. గత విద్యాసంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఆధీనంలోని సంగీత, నృత్య కళాశాలలు, పాఠశాలలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి విద్యాత్మక పరంగా అనుబంధం చేయడం జరిగింది. అంతే కాకుండా అమెరికాలోని సిలికాంనాధ్ర వారి (మనబడి, సంపద) ద్వారా నిర్వహిస్తున్న కోర్సులు కూడా మన విశ్వ విద్యాలయానికి అనుబంధమైనాయి. వీటికి సంబధించిన వార్షిక పరీక్షలు నిర్వహించి పరీక్షా ఫలితాలను విడుదల చేసి సర్టిఫికెట్లను సకాలంలో పంపడమైంది.

2026-27 విద్యాసంవత్సరంలో కొత్తగా వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందుతున్న విద్యార్థులకు సాదారంగా స్వాగతం పలుకుతున్నాం.

కృతజ్ఞతలతో....

**ఉపాధ్యక్షులు ఐ/సి**

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | పరిచయం | 6 |
| 2. | విశ్వవిద్యాలయ లక్ష్యాలు | 7 |
| 3. | ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ | 8 |
| 4. | 2026-27 విద్యా సంవత్సరం పీఠాలు, శాఖల వారీగా ప్రోగ్రామ్స్, కాలవ్యవధి, సీట్లు, ఫీజులు, ప్రవేశ అర్హతల వివరాలు | 9 |
| 5. | ప్రవేశ పద్ధతి | 12 |
| 6. | దరఖాస్తు చేసుకునే పద్ధతి | 12 |
| 7. | హాజరు శాతం | 13 |
| 8. | ఉత్తీర్ణత గ్రేడ్స్ వివరాలు (CBCS) | 13 |
| 9. | నిలుపుదల (డిటెన్షన్) | 15 |
| 10. | మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్) | 15 |
| 11. | Anti Ragging Committee & Anti Drug Committee | 15 |
| 12. | పునఃప్రవేశం (రీ-అడ్మిషన్) | 16 |
| 13. | రిజర్వేషన్లు | 16 |
| 14. | అదనపు సీట్లు | 16 |
| 15. | ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు | 17 |
| 16. | ఉపకార వేతనాలు | 17 |
| 17. | విద్యార్థి వసతి గృహాలు (హాస్టళ్ళు) | 17 |
| 18. | విశ్వవిద్యాలయ గ్రంథాలయం | 18 |


★ ★ ★

# 1. పరిచయం

1985 డిశంబర్ 2న దేశంలోనే రెండవ భాషా విశ్వవిద్యాలయంగా తెలుగు విశ్వవిద్యాలయం స్థాపన జరిగింది. బోధన, పరిశోధన, ప్రచురణ, విస్తరణసేవ వంటి కార్యక్రమాల ద్వారా తెలుగు భాషని, సాహిత్యాన్ని, సంస్కృతిని, చరిత్రని పరిరక్షించుకోవడం, అభివృద్ధిపరచుకోవడం, వ్యాపింపచేయడం లక్ష్యంగా ఈ విశ్వవిద్యాలయం ఏర్పడింది. తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నతస్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం, తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగాను, బోధన భాషగానూ అభివృద్ధిపరచడం వంటివి ఈ విశ్వవిద్యాలయం ఏర్పరచుకున్న కొన్ని ముఖ్యలక్ష్యాలు.

దేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపు చేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల బృందం 2024లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని (ఉమ్మడి తెలుగు విశ్వవిద్యాలయం) సందర్శించి  ఇక్కడి విద్యాత్మక, పరిపాలనాపరమైన కార్యక్రమాలను మదింపుచేసి 2024లో విశ్వవిద్యాలయానికి 'సి' గ్రేడును ప్రకటించింది. విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ ప్రోగ్రాంలను రాజమండ్రి, శ్రీశైలం, కూచిపూడి ప్రాంగణాలలో తరగతులు నిర్వహించడం జరుగుతుంది. రెగ్యులర్ ప్రోగ్రాంలకు పరిమిత  హాస్టల్ వసతి రాజమహేంద్రవరం, కూచిపూడి, శ్రీశైలం ప్రాంగణాలలో  ఏర్పాటు చేయడం జరుగుతుంది.

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ సభ్యుల సూచనల మేరకు ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత విద్యావిధానంలో ఉన్న 'ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్' (సిబిసిఎస్)ను  పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అమలుపరుస్తున్నది. ఈ విధానంలో తనకు అభిరుచి ఉన్న, తన అభివృద్ధికి తోడ్పడతాయనుకునే ప్రోగ్రాంలను ఎంచుకునే స్వేచ్ఛ విద్యార్థికి ఉంటుంది. ఈ పద్ధతిలో విద్యార్థి చేసిన ప్రోగ్రాంలకు ప్రపంచంలోని ఇతర విశ్వవిద్యాలయాల్లో గుర్తింపు పెరుగుతుంది.

విశ్వవిద్యాలయ పరిపాలనలో పారదర్శకతను పెంచడంకోసం అలాగే పనులను సులువుగా, శీఘ్రంగా చేయడంకోసం ముఖ్యవిభాగాలైన ఆర్థిక, పరిపాలన, విద్యాత్మక, పరీక్షలు వంటి విభాగాల్లో పూర్తిస్థాయిలో కంప్యూటరైజేషన్ చేసే దిశగా విశ్వవిద్యాలయం చర్యలు చేపట్టింది.

విశ్వవిద్యాలయంలో రెగ్యులర్/సాయంకాలం కోర్సులందు తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళల పట్ల ఆసక్తితో 2026-27 విద్యా సంవత్సరంలో వివిధ ప్రోగ్రాంలలో చేరదలచుకున్న విద్యార్థులకు విశ్వవిద్యాలయం స్వాగతం పలుకుతోంది.

# 2. విశ్వవిద్యాలయ లక్ష్యాలు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు వంటి అంశాల సర్వతోముఖాభివృద్ధికోసం కింది లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు నిరంతరం కృషి సల్పుతున్నది.

1. తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి రంగాల్లో విశ్వవిద్యాలయం ఉన్నత స్థాయి పరిశోధన కేంద్రంగా పనిచేయడం

2. తెలుగు భాషా సాహిత్యం, చరిత్ర, సంస్కృతులనూ, అందుకు సంబంధించిన విషయాలనూ అధ్యయనం చేయదలచిన భారతదేశంలోని వారికి, విదేశాల్లోని వారికి శిక్షణ ఇవ్వడం

3. కళలు, సంస్కృతి, సంగీతం, నాటకం, చిత్రలేఖనం, శిల్పకళ, జానపద విజ్ఞానం, జానపద కళలు, జ్యోతిషం, పురావస్తు శాస్త్రం, సాహిత్యం, వ్యాకరణం, భాషా శాస్త్రం, చరిత్ర, మతం, వేదాంతం, వైద్యం, ఇంజనీరింగు, విజ్ఞాన శాస్త్రాలు, హస్తకళలు మొదలైన వాటిల్లో ఉన్నత అధ్యయనానికీ, పరిశోధనకూ వీలు కల్పించడం

4. విశ్వవిద్యాలయ లక్ష్యాలకు అనుగుణమైన అవసరాల ప్రకారం తెలుగు పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువదించడం, ఇతర భాషల్లోని పుస్తకాలను తెలుగులోకి అనువదించడం

5. తెలుగుభాషకు, సంస్కృతికి, చరిత్రకు సంబంధించిన శిలాశాసనాలను అన్వేషించడం, వాటిని సంకలనం చేయడం, పరిశోధన ఆధారంగా వెల్లడైన అంశాలతో వాటిని ప్రచురించడం

6. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తెలుగు మాట్లాడేవారు, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో నివసిస్తూ తెలుగు మాట్లాడేవారు, పరిశ్రమలు, ఇతర వృత్తులకు సంబంధించి ఉపయోగించే తెలుగు మాటలు, నుడికారం, వ్యావహారిక పదజాలం, కొత్తగా ఎప్పటికప్పుడు రూపొందే పదాలను సంకలనం చేయడం, ప్రచురించడం

7. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ప్రాచీన తెలుగు సాహిత్యంపై పరిశోధనలకు వీలు కల్పించడం

8. తెలుగును ఆధునిక విజ్ఞాన భాషగానూ, బోధన భాషగానూ అభివృద్ధి పరచడం. భాషాభివృద్ధి గురించిన పరిశోధనకు సదుపాయాలు కలుగచేయడం, కార్యవిధానాలను నిర్ణయించడం, అందుకు తగిన పద్ధతులను రూపొందించడం.

# 3. ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్

దేశంలోని విశ్వవిద్యాలయాలను, కళాశాలలను మదింపుచేసే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్ సూచనలమేరకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బి.ఎఫ్.ఎ., బి.డిజైన్, బి.ఎల్.ఐ.ఎస్.సి., ఎం.ఎఫ్.ఎ., ఎం.ఎ., ఎం.పి.ఎ., ఎం.సి.జె. ప్రోగ్రామ్‌లలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌ను అమలు పరుస్తున్నది. ఈ విద్యాసంవత్సరంలో ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్‌ను పూర్తి స్థాయిలో కాకుండా అందులోని మౌలిక అంశాలను తీసుకొని ఆయా ప్రోగ్రామ్‌ల సిలబస్‌లను రూపొందించడం జరిగింది.

ఈ విధానం ద్వారా తనకు ఆసక్తి, అభిరుచి ఉన్న ప్రోగ్రాంలను, తన అభివృద్ధికి అవకాశం ఉంటుందని భావించే కోర్సులను ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ విద్యార్థికి కల్పించడం జరుగుతుంది. విద్యార్థి తను చేరిన సబ్జక్టుల నుంచి మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయంలోని ఇతర శాఖలు అందించే సబ్జక్టులనుంచి కూడా కొన్ని కోర్సులను ఎంచుకొని చేయవచ్చు.

2014-15 విద్యాసంవత్సరం నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించే ఎం.ఎ., ఎం.పి.ఎ., ప్రోగ్రామ్‌లలో ప్రవేశపెట్టిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ కింది విధంగా ఉంటుంది.

1. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి అభ్యసిస్తున్న సబ్జక్టుకు సంబంధించిన ప్రోగ్రామ్‌నుంచి 5 కోర్సులు, ఇతర సబ్జక్టుల నుంచి 1 కోర్సు కలిపి మొత్తం 6 కోర్సులను చదవవలసి ఉంటుంది.
2. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి ప్రవేశం పొందిన ప్రోగ్రామ్‌లో ఆయా శాఖలు 6 కోర్సులను బోధించడం జరుగుతుంది. మొదటి 4 కోర్సులు విద్యార్థులందరూ తప్పనిసరిగా తీసుకోవలసి ఉంటుంది. శాఖ ఆఫర్ చేస్తున్న 5, 6 కోర్సుల నుంచి ఏదైనా ఒక కోర్సును తన అభిరుచిమేరకు ఎంచుకొనే అవకాశం విద్యార్థికి ఉంటుంది. అంటే మొత్తంగా తన సబ్జక్టులో విద్యార్థి ఒక సెమిస్టర్‌లో 5 కోర్సులు తీసుకుంటాడు.
3. 6 వ కోర్సు తన సబ్జక్టుకు సంబంధించి కాకుండా ఇతర శాఖలు అందించే ఏదైనా కోర్సును విద్యార్థి తీసుకోవలసి ఉంటుంది.
4. ఈ విద్యాసంవత్సరంలో ఎం.ఎ., ఎం.పి.ఎ., ప్రోగ్రామ్ లలో ప్రవేశం పొందుతున్న విద్యార్థులందరూ మొదటి సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ కంప్యూటర్ సెల్ ద్వారా అందించే 'కంప్యూటర్ అప్లికేషన్స్' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
5. రెండవ సెమిస్టర్‌లో 6 వ కోర్సుగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరూ భాషలు అనువాద అధ్యయన కేంద్రం ద్వారా అందించే 'కమ్యూనికేషన్ స్కిల్స్' కోర్సును తీసుకోవలసి ఉంటుంది.
6. ప్రతి సెమిస్టర్‌లో విద్యార్థి మూడు కోర్సులు ఒక్కొక్కటి 4 క్రెడిట్‌లవి, రెండు కోర్సులు ఒక్కొక్కటి 3 క్రెడిట్‌లవి, ఒక కోర్సు రెండు క్రెడిట్‌లది కలిపి మొత్తం 20 క్రెడిట్‌లు సంపాదించుకోవలసి ఉంటుంది. సిద్ధాంతం కోర్సుకు ఒక క్రెడిట్‌కు వారంలో ఒక గంట బోధన ఉంటుంది. ప్రాయోగికం కోర్సుకు ఒక క్రెడిట్ వారంలో ఒక గంటన్నర బోధన ఉంటుంది.

# 4. 2026-27 విద్యా సంవత్సరం  పీఠాలు, శాఖల వారీగా ప్రోగ్రామ్స్ కాలవ్యవధి, సీట్లు, ఫీజులు, ప్రవేశార్హతలు

## సాహిత్యపీఠం, నన్నయ ప్రాంగణం

సమాచార ఫోన్ నెంబర్లు: **9652789004  & 9182691954**

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | రెగ్యులర్ కోర్సు ఫీజు రూ.లు | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | | |
| తెలుగు సాహిత్య అధ్యయన శాఖ | | | | | |
| 1 | ఎం.ఏ.తెలుగు | 2 సంవత్సరాలు<br>4 సెమిస్టర్లు | 20 | 7,000<br>(ఒక్కో సంవత్సరానికి) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైన డిగ్రీ పాసై ఉండాలి. తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలి,లేదా తెలుగు ఆప్షనల్ గా డిగ్రీ పాసై ఉండాలి. |

## జ్యోతిష్యం

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు రూ.లు | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | |
| | 1 జ్యోతిష్యం సర్టిఫికెట్ కోర్సు (సాయంకాలం ) | ఒక సంవత్సరం | 30 | | 4,000/- | పదవ తరగతి పాసై ఉండాలి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. |
| | 2. జ్యోతిష్యం డిప్లొమా కోర్సు (సాయంకాలం ) | ఒక సంవత్సరం | 30 | | 5,000/- | జ్యోతిష్యం సర్టిఫికెట్ కోర్సు పాసై ఉండాలి (లేదా ) పదవ తరగతి పాసై విశ్వ విద్యాలయం నిర్వహించు సర్టిఫికెట్ కోర్సు స్థాయి సిలబస్ గల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. |

# యోగా

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు రూ.లు | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | |
| 1 | యోగా డిప్లొమా కోర్సు | ఒక సంవత్సరం | 40 | | 5,000/- | ఇంటర్మీడియట్ పాసై ఉండాలి |
| 2 | యోగా సర్టిఫికెట్ కోర్సు | 6 నెలలు | 40 | | 4,000/- | 10 వ తరగతి పాసై ఉండాలి |

## చరిత్ర – సంస్కృతి – పురావస్తు శాస్త్ర పీఠం, శ్రీశైలం ప్రాంగణం

సమాచార ఫోన్ నెంబర్లు: **9989240806**

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు రూ.లు | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | |
| 1 | ఎం.ఏ. చరిత్ర, పురావస్తు శాస్త్రం | 2సంవత్సరాలు 4 సెమిస్టర్లు | 20 | - | 7,000 (ఒక్కో సంవత్సరానికి) | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండాలి. |

# శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం, కూచిపూడి ప్రాంగణం

## సమాచార ఫోన్ నెంబర్లు: **9573509774**

| క్ర.స. | శాఖ/కోర్సు | కాలవ్యవధి | సీట్లు | | రెగ్యులర్ కోర్సు ఫీజు రూ.లు | ప్రవేశ అర్హతలు |
|---|---|---|---|---|---|---|
| | | | రెగ్యులర్ | సెల్ఫ్ సపోర్టింగ్ | | |
| 1 | ఎం.పి.ఏ కూచిపూడి నృత్యం | 2 సం.లు<br>4 సెమిస్టర్లు | 20 | - | 7,000/- | గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి కూచిపూడి నృత్యంలో డిగ్రీ పాసై ఉండాలి. లేదా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ పాసై ఉండి (అ) ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి కూచిపూడి నృత్యంలో సర్టిఫికేట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. (ఆ) ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రసిద్ధ నాట్య సంస్థలలో 5 సం.ల ప్రదర్శనానుభవం కలిగి ఉన్నట్లు సర్టిఫికెట్ ఉండాలి లేదా (ఇ) సంబంధిత విషయంలో దూరదర్శన్ 'బి' గ్రేడ్ ఆర్టిస్ట్ అయి ఉండాలి. |
| 2 | డిప్లొమా ఇన్ కూచిపూడి నృత్యం | 2 సం.లు | 30 | - | 1,000/-<br>(సం.రానికి) | కూచిపూడి నృత్యంలో సర్టిఫికేట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| 3 | డిప్లొమాఇన్ సాత్త్వి నయం | 1 సంవత్సరం | 20 | - | 4,000/- | పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, కూచిపూడి, ఆంధ్రనాట్యాల్లో గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో సర్టిఫికెట్ కోర్సు పాసై ఉండాలి. (తరగతులు మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంకాలం 5.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది.) |
| 4 | డిప్లొమా ఇన్ యక్షగానం | 1 సంవత్సరం | 20 | - | 4,000/- | నృత్యంలో సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. |
| 5 | సర్టిఫికెట్ ఇన్ కూచిపూడి నృత్యం | 4 సం.లు | 30 | - | 800/-<br>(సం.రానికి) | తెలుగు, ఇంగ్లీషు భాషల్లో పరిజ్ఞానం కలిగి, పది సం.లు వయస్సు నిండి ఉండాలి. |

# 5. ప్రవేశ పద్ధతి

1. పి.జి. ప్రోగ్రాంలలో ప్రవేశానికి కనీసం 36 శాతం (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 15 శాతం) మార్కులు పొందిన అభ్యర్థులు అర్హులు. ప్రదర్శన కళల ప్రోగ్రాంలలో సిద్ధాంతం, ప్రాయోగికం పరీక్షల్లో విడివిడిగా కనీస నిర్ణీత అర్హత మార్కులు 18+18 (ఎస్.సి./ఎస్.టి./వికలాంగ అభ్యర్థులకు 7.5+7.5) పొందిన వారే ప్రవేశానికి అర్హులవుతారు.
2. ప్రతి ప్రోగ్రాంలో ఐదు మంది కంటే తక్కువమంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొన్నట్లయితే ఆ ప్రోగ్రాం నిర్వహించడం వీలుపడదు. దరఖాస్తు రుసుము వాపసు ఇవ్వబడదు. ప్రతి స్పెసిలైజ్డ్ లో కనీసం ఐదుగురు విద్యార్థులుండాలి.
3. ఏ విశ్వవిద్యాలయం నుంచైనా ఒక ప్రోగ్రాం పూర్తి చేసిన వారు తిరిగి అదే ప్రోగ్రాంలో ప్రవేశానికి అర్హులుకారు.

# 6. దరఖాస్తు చేసుకునే పద్ధతి

2026-27 విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయం నిర్వహించే ఎం.ఏ. తెలుగు, జ్యోతిష్యం, యోగా, సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులు (రాజమండ్రి). ఎం.ఏ. చరిత్ర-పురావస్తుశాస్త్రం(శ్రీశైలం), ఎం.పి.ఏ. కూచిపూడి నృత్యం, యక్షగానం డిప్లొమా, సాత్త్వికాభినయం డిప్లొమా, కూచిపూడి నృత్యం డిప్లొమా, కూచిపూడి నృత్యం సర్టిఫికెట్ (కూచిపూడి)లందు ప్రవేశం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరడమైంది. **దరఖాస్తు ఫీజు రూ. 500/- లను కేవలం క్రింద గల QR కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి**, పూర్తి చేసిన దరఖాస్తులను కన్వీనర్, సెంట్రల్ అడ్మిషన్స్ కమిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం-533124, ఆంధ్రప్రదేశ్ వారికి స్వయంగా గానీ, రిజిస్టర్డ్ పోస్టు, కొరియర్ ద్వారా పంపగలరు. వెబ్ అడ్రసు www.teluguuniversityap.in

REGISTRAR POTTI SRIRAMU

SCAN & PAY

UPI ID : 87774001@ubin

## ప్రవేశ పరీక్షా కేంద్రాలు

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, శ్రీశైలం, కూచిపూడి ప్రాంగణాలలో ప్రోగ్రాంలకు ప్రవేశ పరీక్షలను ఆయా ప్రాంగణాల్లో నిర్వహించడం జరుగుతుంది.

# 7. హాజరు శాతం

విశ్వవిద్యాలయంలో పూర్తికాలిక (రెగ్యులర్) ప్రోగ్రాంలలో ప్రవేశించిన అభ్యర్థులు సెమిస్టరు పరీక్షలు రాయడానికి 75శాతం హాజరు విధిగా ఉండాలి. 75 శాతం కన్నా తక్కువ హాజరు ఉన్న అభ్యర్థులు సెమిస్టర్ / సంవత్సరాంత పరీక్షలకు హాజరు కావడానికి అర్హులు కారు. అనారోగ్యరీత్యా మెడికల్ సర్టిఫికెట్‌పై 10 శాతం వరకు హాజరు మినహాయింపు ఉంటుంది. ఇందుకోసం రూ. 1000/–లకు (కండొనేషన్ ఫీజు) QR కోడ్ ద్వారా ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి.

# 8. ఉత్తీర్ణత గ్రేడ్స్ వివరాలు (CBCS)

1. P.G. Courses:

A) Percentage & Relative Letter Grade

| Grade | Percentage of Marks |
|---|---|
| A+ | 75% & above |
| A | 65% to 74% |
| B+ | 60% to 64% |
| B | 55% to 59% |
| C | 50% to 54% |
| D | 40% to 49% |
| F | Less than and equal to 39% |

B) Scale Points & Grades

| Scale Points | Grades |
|---|---|
| 10 points | A+ |
| 9 points | A |
| 8 points | B+ |
| 7 points | B |
| 6 points | C |
| 5 points | D |
| 0 points | F |

C) Distribution of Divisions

| Class | Grade Points (CGPA) |
|---|---|
| I Division with Distinction | 8 to 10 |
| I Division | 6.5 to < 8 |
| II Division | 5.5 to < 6.5 |
| II Division 55% of marks | 6 |
| III Division | 5 to < 5.5 |
| Fail | Below 5 |

2. డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులు: వార్షిక పరీక్షల విధానం

విశిష్ట శ్రేణి – 70 శాతం అంతకు పైన

ప్రథమ శ్రేణి – 60 శాతం నుంచి 70 శాతం లోపల

ద్వితీయ శ్రేణి – 50 శాతం నుంచి 60 శాతం లోపల

సామాన్యశ్రేణి – 35 శాతం నుంచి 50 శాతం లోపల

# 9. నిలుపుదల (డిటెన్షన్)

పి.జి. ప్రోగ్రాంలలో మొదటి సెమిస్టర్‌లో నిబంధనల మేరకు అన్ని ఫీజులు చెల్లించి, తగిన హాజరు శాతం కలిగి, హాల్ టికెట్లు పొందిన విద్యార్థులెవరైనా అనివార్య కారణాల వల్ల పరీక్షకు హాజరు కానట్లయితే వారు రెండవ సెమిస్టర్ ప్రవేశానికి అర్హులు. అయితే ఆ సంవత్సరం రెండు సెమిస్టర్లలోని మొత్తం పేపర్లలో కనీసం సగం పేపర్లు ఉత్తీర్ణులైనవారు మాత్రమే రెండవ సంవత్సరంలోకి ప్రమోట్ కావడానికి అర్హులు. సర్టిఫికెట్ కోర్సు వారికి ఇదే పద్ధతి మూడు, నాలుగు సంవత్సరాలకు కూడా వర్తిస్తుంది. ఏ సంవత్సరంలోనైనా ఆ సంవత్సరంలోని మొత్తం పేపర్లలో సగం పేపర్లు ఉత్తీర్ణులు కాని విద్యార్థులు తదుపరి సంవత్సరానికి ప్రవేశార్హత కోల్పోతారు.

# 10. మెరుగుదల (ఇంప్రూవ్‌మెంట్)

విశ్వవిద్యాలయంలోని వివిధ ప్రోగ్రామ్స్ ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలను ఆయా కోర్సుల రెట్టింపు కాలపరిమితిలోగా రాసుకోవడానికి అనుమతించడం జరుగుతుంది. అయితే ఏ సంవత్సరంలోనైనా లేదా సెమిస్టర్‌లోనైనా అన్ని పేపర్లు పాసైన వారు మాత్రమే ఆ తదుపరి వెంటనే జరిగే పరీక్షలలో ఇంప్రూవ్‌మెంట్ రాసుకోవచ్చు. ఆ పిమ్మట ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం వీలుపడదు.

# 11. Anti Ragging Committee & Anti Drug Committee

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, విశ్వవిద్యాలయంలో Anti Ragging Committee & Anti Drug Committeeని ఏర్పాటు చేయడమైనది. ఎవరైనా విద్యార్థినీ విద్యార్థులు విశ్వవిద్యాలయంలో ర్యాగింగ్ మరియు డ్రగ్ కు పాల్పడినట్లయితే అట్టి వారు శిక్షార్హులవుతారు. విద్యార్థులు ప్రోగ్రాంలలో చేరినప్పుడు ర్యాగింగ్ మరియు డ్రగ్ లలో పాల్గొనబోమని హామీపత్రాన్ని ఇవ్వవలసి ఉంటుంది.

ర్యాగింగ్ కు సంబంధించిన పలు విషయాలపై అవగాహనకోసం, అఫిడవిట్‌లు సమర్పించడంకోసం విద్యార్థులు జాతీయస్థాయిలోగల మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖవారి వెబ్‌సైటు www.antiragging.in లేదా www.amanmovement.org ను సంప్రదించవచ్చు. అలాగే ర్యాగింగ్ మరియు డ్రగ్ కు సంబంధించి విద్యార్థులకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే విశ్వవిద్యాలయ స్థాయిలోగల అధికారులకు తెలియపరచవచ్చు.

# 12. పునఃప్రవేశం (రీ-అడ్మిషన్)

ప్రవేశం పొంది ప్రొగ్రాంలో మధ్యలో ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ తీసుకునిగాని/తీసుకోకుండా గాని విశ్వవిద్యాలయం వదలి వెళ్ళిన వారు నిబంధనల మేరకు రెండవ/ మూడవ/నాల్గవ సంవత్సరంలోకి అర్హత పొంది, కారణాంతరాల వల్ల కంటిన్యూ చేయనట్లయితే కోర్సు కాలపరిమితికి రెట్టింపు కాలపరిమితిలోగా కోర్సు పూర్తి చేసే విధంగా తిరిగి ప్రవేశం కల్పించవచ్చు. (టి.సి. తీసుకొని వెళ్ళినవారు అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, టి.సి. తీసుకోని వారు కేవలం ట్యూషన్ ఫీజు చెల్లించవలసి ఉంటుంది.) పి.జి. కోర్సులు చేసే విద్యార్థులు ప్రథమ సంవత్సరం మధ్యలోనే డిస్‌కంటిన్యూ చేసినట్లయితే ఆ తదుపరి సంవత్సరంలో మాత్రమే, మరల ప్రవేశం పొందడానికి అర్హత ఉంటుంది. సంబంధిత ఫీజులు మొత్తం మరల చెల్లించవలసి ఉంటుంది. వారికి ఉపకార వేతనం పొందే అర్హత ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటుంది.

# 13. రిజర్వేషన్లు

ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు రిజర్వేషన్లు వర్తింపజేయడం జరుగుతుంది.

# 14. అదనపు సీట్లు

విశ్వవిద్యాలయం నిర్వహించే పి.జి. ప్రోగ్రాంలు, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రొగ్రాంలలో నిర్దేశించిన సీట్లకు అదనంగా 5 సీట్లు ఈ కింద సూచించిన అభ్యర్థులకు యు.జి.సి., ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యతా క్రమంలో కేటాయించడమవుతుంది.

1. మాజీ సైనికుల పిల్లలకు, సైనికుల పిల్లలకు
2. స్పోర్ట్స్ / ఎన్.సి.సి./ ఎన్. ఎస్. ఎస్. సర్టిఫికెట్లు పొందిన వారికి.

పైన సూచించిన కోటాలో సీట్లు పొందగోరేవారు తాము ఏ కేటగిరిలో సీట్లు పొందగోరుతున్నారో దానికి సంబంధించిన పూర్తి వివరాలు దరఖాస్తులో సూచించి, అందుకు సంబంధించిన సర్టిఫికెట్ల నకలు ప్రతులు దరఖాస్తుకు జతపరచాలి.

గమనిక : PSCHE వారి లేఖ నం. APSCHE/UM-738/Committ.NI.Quota/Rajbhavan/2006, dt. 9.3.2006 ప్రకారం జాతీయ సమైక్యతా కోటా (National Integration Quota) కింద ఇతర రాష్ట్రాల విద్యార్థులకు విశ్వవిద్యాలయంలోని అన్ని రెగ్యులర్ ప్రొగ్రాంలలో 5 శాతం సీట్లు అదనంగా (Supernuumerary Seats) కేటాయించడమవుతుంది. వీరు రెగ్యులర్ ప్రొగ్రాంలకు విద్యార్థులు చెల్లిస్తున్న రేట్ల ప్రకారం ఫీజులు చెల్లించాలి.

# 15. ప్రవాసాంధ్రులకు సీట్ల కేటాయింపు

యు.జి. ప్రోగ్రాంలలో రాష్ట్రేతరాంధ్రులకు రెండు సీట్లు, విదేశాంధ్రులకు రెండు సీట్లు; పి.జి. ప్రోగ్రాంలలో రాష్ట్రేతరాంధ్రులకు నాలుగు సీట్లు, విదేశాంధ్రులకు నాలుగు సీట్లు సూపర్ న్యూమరరీ కోటా కింద కేటాయించబడతాయి.

# 16. ఉపకార వేతనాలు

విశ్వవిద్యాలయంలోని పూర్తికాలిక పి.జి. ప్రోగ్రాంలోని బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు  మంజూరు చేసే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయంలోని పూర్తికాలిక ప్రోగ్రాంలలో సెల్ఫ్ సపోర్టింట్ సీట్లలో ప్రవేశం పొందిన బి.సి., ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ స్కాలర్‌షిప్‌లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవలసివుంటుంది. దరఖాస్తు చేసుకున్న వారికి కొంత మొత్తాన్ని మంజూరు చేసే అవకాశం ఉంటుంది.

1. ఎస్.సి., ఎస్.టి., అభ్యర్థులకు – (తల్లిదండ్రుల, సంరక్షకుల సంవత్సరాదాయం రాష్ట్ర ప్రభుత్వం నియమనిబంధనల మేరకు) కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ప్రవేశ సమయంలో సమర్పించిన మీదట వివిధ ప్రోగ్రాంలలో ప్రవేశం పొందిన అభ్యర్థులకు – పూర్తి ట్యూషను ఫీజు, స్పెషల్ ఫీజుల్లో మినహాయింపు ఉంటుంది. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు సమర్పించని వారు పూర్తి ఫీజు చెల్లించి (వాపసు చేయడం వీలుపడదు) ప్రవేశం పొందాలి. ఒకసారి చెల్లించిన ఫీజు ఎట్టి పరిస్థితుల్లోనూ వాపసు చేయడం వీలుపడదు. ఎస్.సి., ఎస్.టి., బి.సి., ఇ.బి.సి. విద్యార్థులు స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారికి మాత్రమే ట్యూషన్ ఫీజు మంజూరయ్యే అవకాశం ఉంటుంది. అలా దరఖాస్తు చేసుకోని వారు ట్యూషన్ ఫీజు వారే చెల్లించవలసి ఉంటుంది.
2. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అభ్యర్థుల వయోపరిమితికి లోబడి స్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరుగుతుంది.

# 17. విద్యార్థి వసతి గృహాలు (హాస్టళ్ళు)

రాజమహేంద్రవరం, శ్రీశైలం, కూచిపూడి ప్రాంగణాల్లోని కోర్సుల్లో చేరే విద్యార్థులకు హాస్టళ్ళలో వసతి సౌకర్యం పరిమిత సంఖ్యలో మాత్రమే కల్పించడం జరుగుతుంది.  ప్రోగ్రాంలో ప్రవేశం పొందిన ప్రతి అభ్యర్థికి హాస్టల్ వసతి కల్పించడానికి వీలుపడదు. (పరిమిత హాస్టల్ వసతి ఉన్నందువల్ల).

ప్రతి విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ఆ విద్యాసంవత్సరం వార్షిక పరీక్షలు అయిపోయేవరకు మాత్రమే హాస్టల్ వసతి ఉంటుంది.  వార్షిక పరీక్షలు అయిపోయిన తరువాత తదుపరి విద్యా సంవత్సరం ఆరంభం తేదీ వరకు హాస్టల్స్ మూసివేయడం జరుగుతుంది. విద్యార్థులకు మంజూరయ్యే ఉపకార వేతనం కంటే మెస్ బిల్లు అధికంగా అయినట్లయితే అదనంగా అయిన మెస్ బిల్లును విద్యార్థులే చెల్లించవలసి ఉంటుంది.  ఆయా నెలల్లో మెస్ బిల్లు

వివరాలు నోటీసు బోర్డులో ఉంచడమౌతుంది. వారంలోపుగా మెస్ బిల్లులను చెల్లించవలసి ఉంటుంది. అలా చెల్లించని వారికి హాస్టల్ సౌకర్యం రద్దు చేయడం జరుగుతుంది. ప్రతి నెలా తరగతులకు 75 శాతం కన్నా తక్కువ హాజరైన అభ్యర్థులకు హాస్టల్ సౌకర్యం, ఉపకార వేతనాలు రద్దవుతాయి. పూర్తి బకాయిలు చెల్లించని విద్యార్థులకు ఎట్టిపరిస్థితుల్లోనూ విశ్వవిద్యాలయం ఎటువంటి సర్టిఫికెట్లను జారీ చేయడం జరగదు.

గమనిక :

1. ఏ సమయంలోనైనా హాస్టల్ నిర్వహించలేని పరిస్థితులు ఏర్పడితే హాస్టల్ మూసివేసే హక్కు విశ్వవిద్యాలయానికి ఉంటుంది. హాస్టల్ లో నివసించే విద్యార్థులు నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణను పాటించవలసి ఉంటుంది. లేనట్లయితే అటువంటి వారిని హాస్టల్ నుంచి తొలగించే అధికారం విశ్వవిద్యాలయానికి ఉంటుంది.
2. విద్యార్థులకు ఎలాంటి వైద్యఖర్చులు విశ్వవిద్యాలయం చెల్లించదు.
3. విశ్వవిద్యాలయం హాస్టల్స్ లో వసతి పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా ప్రతి నెలా 30/31 రోజులకు (కామన్ బిల్లు) మెస్ బిల్లు వేయడం జరుగుతుంది. అనారోగ్య కారణాల వలన హాస్టల్ / మెస్ సదుపాయం వినియోగించుకో విద్యార్థినీ విద్యార్థులు మెడికల్ సర్టిఫికెట్ ను సంబంధిత పీఠాధిపతి/ శాఖాధిపతి ధ్రువీకరణతో హాస్టల్ చీఫ్ వార్డెన్ కు సకాలంలో అందజేసిన పక్షంలో సదరు విద్యార్థినీ విద్యార్థులకు నెలలో 7 రోజులకు మాత్రమే మెస్ బిల్లు నుండి మినహాయింపు కల్పించడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని ముందుగా వార్డెన్/కేర్ టేకర్ కు రాతపూర్వకంగా తెలియజేయవలసి ఉంటుం

# 18. విశ్వవిద్యాలయ గ్రంథాలయం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కూచిపూడి, శ్రీశైలం ప్రాంగణాల్లో గ్రంథాలయాలు పనిచేస్తున్నాయి.

**పనివేళలు :**

గ్రంథాలయం ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పనిచేస్తుంది.

**పఠన సామగ్రి :**

తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతం, లలితకళలు, జ్యోతిషం, వైజ్ఞానిక జర్నలిజం మొదలైన విషయాలపై గ్రంథాలయంలో విలువైన గ్రంథాలు ఉన్నాయి. అలాగే కృష్ణాపత్రిక, భారతి, కళ, నాట్యకళ ఉపయోగపడేవి లభ్యమవుతున్నాయి.